# డిసెంబర్, 2017- ఆయిల్ పామ్ సాగుపై సూచనలు

- ❖ ఆయిల్ పాంలో అంతర పంటలు పండించేటపుడు నీరు, ఎరువులు సిఫారసు మేరకు ఆయిల్ పాంకు మరియు అంతర పంటలకు తప్పనిసరిగా వేరువేరుగా అందించాలి.

- ❖ ఆయిల్ పాంలో బోరాన్ లోపం ఉన్నట్లయితే లేత ఆయిల్ పాం ఆకులు కొక్కేలుగా మరియు చేప ముల్లులా ఏర్పడతాయి. దీని నివారణకు నేల మరియు పత్ర విశ్లేషణను అనుసరించి సిఫారసు మేరకు 100 గ్రాముల బోరాక్స్ ను లోపం ఉన్న ప్రతి చెట్టుకు ప్రతి సంవత్సరం వేయాలి.

- ❖ ఆయిల్ పాం లో 2,4-డి, 2,4,5-టి వంటి కలుపు మందులను వాడరాదు. ఆయిల్ పాం లో కాపర్ ధాతువు, మైల తుత్తముతో తయారు చేసిన మందులను వాడకూడదు. ఇవి ఆయిల్ పాం మొక్కలపై దుష్ప్రభావం చూపుతాయి..

- ❖ ఆయిల్ పామ్ లో సంచి పురుగులు ఆకుల క్రింద వేలాడుతూ ఉంటాయి. ఈ పురుగులు ఆకులను తినేస్తాయి. వీటి నివారణకు పురుగు సోకిన ఆకులను మరియు ఎండు ఆకులను కోసి తగులబెట్టాలి మరియు 10 మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ మందును 10 మిల్లీలీటర్ల నీటితో కలిపి వేరు ద్వారా ఎక్కించాలి.

- ❖ లేత ఆయిల్ పాం తోటల్లో మొవ్వ కుళ్ళు తెగులు ముందస్తు నివారణకు ం.1 శాతం కార్బండిజం ద్రావణాన్ని మొక్క మొవ్వలో వర్షాకాలం ముందు మరియు తర్వాత పోయాలి.

- ❖ కాండము తడి తెగులు ఆశించిన ఆయిల్ పాం మొక్కలలో ముదురు ఆకులు, ముదురు గోధుమ లేదా చాక్లెట్ బ్రౌన్ రంగులోకి మారి మొవ్వు వాలిపోతుంది. ఈ తెగులు ఎక్కువై లేత ఆకులకు సోకి చెట్టు చనిపోయే అవకాశముంది.

- ❖ కాండము తడి తెగులును నిర్ధారించుటకు కాండము మొదలు భాగములో ఇనుపచువ్వతో లేక ఆగరుతో లేక గడ్డపారతో పొడిస్తే మొక్క నుండి పులిసిన వాసన గల ద్రవం వస్తుంది. ఆ చెట్టుకు వెంటనే కాండం శస్త్ర చికిత్స చేయాలి.